

# ప్రజాజ్యోతి

నిజామాబాద్ కామారెడ్డి

శుక్రవారం | 21 | మార్చి | 2025 | పేజీలు: 6


## ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

2



# ప్రజలకు నీళ్ల కోసం రోడ్డు ఎక్కకుండా చూడాల్సిన బాధ్యత పంచాయతీ కార్యదర్శులదే





**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 20.** కామారెడ్డి శాసన సభ్యులు కాటిపెల్లి వెంకట రమణా రెడ్డి మాట్లాడుతూ, ప్రజలకు నీళ్ళ సమస్యలు కోసం రొడ్డెక్కకుండ చూడాల్సిన బాధ్యత పంచాయతీ కార్యదర్శుల పై ఉందని, క్షేత్ర స్థాయిలో పర్యటించి ముందస్తు ప్రణాళికలతో నీటి సరఫరా అయ్యే విధంగా స్థానిక, ఉన్నతాధికారు లకు సమాచారం అందించి సమస్యను పరిష్కరించాలని తెలిపారు. అవసరమైన ప్రతిపాదనలు స్థానిక అవసరాలను బట్టి స్పష్టంగా ఒకే ఫార్మాట్ లో సిద్ధం చేయాలనీ సూచించారు. వచ్చే జూన్ మాసం వరకు నీటి సమస్యలు రాకుండా చూడాలని పేర్కొన్నారు. పంచాయతీ కార్యదర్శులకు ప్రతీ నీటి వసతులపై అవగాహన ఉండాలని తెలిపారు.

అంతిమంగా ప్రజలకు అవసరమయ్యే త్రాగునీటి సమస్యలు రాకుండా చూడాల్సిన బాధ్యత పంచాయతీ కార్యదర్శుల పై ఉందని అన్నారు. ఇప్పటికే గ్రామాల్లో ఉన్న ట్యాంకర్లు అందుబాటులోకి తీసుకురావాలని, ఏమైనా మరమ్మత్తులు ఇంటే చేయించాలని సూచించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డి.శ్రీనివాస్ రెడ్డి, మిషన్ భగీరథ ఈఈ రమేష్, జిల్లా పంచాయతీ అధికారి మురళీ, కామారెడ్డి మున్సిపల్ కమిషనర్ రాజేందర్ రెడ్డి, ఎంపీడీఓ లు, డివిజనల్ పంచాయతీ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి పది పరీక్షలు

### ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు

### పరీక్ష రాయనున్న 380 మంది విద్యార్థులు



నాగిరెడ్డిపేట్,మార్చి20(ప్రజాజ్యోతి): నేటి నుంచి ప్రారంభమయ్యే పదో తరగతి పరీక్షల నిర్వహణ కోసం నాగిరెడ్డిపేట్ మండలంలో ఏర్పాటు చేసిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గోపాల్ పెట్,ఆదర్శ పాఠశాల పరీక్షా కేంద్రాలను పరీక్షల కోసం అధికారులు సర్వం సిద్ధం చేశారు.మండలంలో గల వివిధ గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న 380 మంది విద్యార్థినీ,విద్యార్థులు ఈ పరీక్షలు రాయనున్నారు.ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు పరీక్షలు జరుగుతాయని.తెలంగాణ ఆదర్శ పాఠశాల యందు చీఫ్ సూపర్డెంట్ గా సముద్రాల వెంకటేశం, డిపార్ట్మెంటల్ ఆఫీసర్,గా

..మిగతా 2లో



### మహిళా సాధికారితనే

# కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

### మహిళా కాంగ్రెస్ కార్యకర్తల ఆత్మీయ సమావేశం

### ఎమ్మెల్యే మదన్ మోహన్

**ఎల్లారెడ్డి మార్చి - 20(ప్రజా జ్యోతి)** మహిళా సాధికారితనే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు అన్నారు. గురువారం పట్టణంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మహిళా కాంగ్రెస్ కార్యకర్తల ఆత్మీయ సమావేశం నిర్వహించబడింది. సమావేశంలో ఎల్లారెడ్డి, నాగిరెడ్డిపేట్, లింగంపేట్, మండలానికి చెందిన మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా

..మిగతా 2లో



## మహిళా సాధికారితనే
# కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

మొదటి పేజీ తరువాయి...

హాజర్రై, మహిళా కాంగ్రెస్ కార్యకర్తలను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ..మహిళా సాధికారితనే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, ప్రజా సంక్షేమానికి ప్రభు త్వం పెద్దపీట వేస్తోందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని, పేదల సంక్షేమానికి అనేక పథకాలను ప్రవేశపెడుతుందని చెప్పారు.తెలంగాణ ప్రభుత్వం మహిళాల సంక్షేమానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ, పలు పథకాలను అమలు చేస్తోందని అన్నారు. మహా లక్ష్మీ పథకం ద్వారా తెలంగాణలోని అన్ని వయస్సుల మహిళలు, బాలికలు, ట్రాన్స్‌జెండర్లకు టీఎస్ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం సౌకర్యం కల్పించబడిందని, ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళలను వ్యాపార, పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడం లక్ష్యంగా, 63 లక్షల మంది మహిళలకు ఆర్థిక సహాయం అందించబడుతుందని అన్నారు. స్వయం సహాయక సంఘాల సభ్యులకు రుణాలు, బీమా సౌకర్యాలు కూడా అందించబడతాయని సూచించారు.ఈ పథకాలు మహిళాల సంక్షేమానికి సాధికారికతకు తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న కృషిని ప్రతిబింబిస్తున్నాయి. మదన్ మోహన్ గ్రామీణ ప్రాంతాల్లో మహిళా కాంగ్రెస్‌ను బలోపేతం చేయడంపై కూడా దృష్టి సారించాలని సూచించారు. ఈ సమావేశం ద్వారా మహిళా కాంగ్రెస్ కార్యకర్తలు ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయడంలో ముందడుగు వేయాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ రజిత, నాగిరెడ్డి పెట్, లింగంపెట్, ఎల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, నియోజకవర్గ మహిళా అధ్యక్షులు, మండల మహిళా అధ్యక్షులు, గ్రామ మహిళా కమిటి నాయకులు పాల్గొన్నారు.

# నేటి నుంచి పది పరీక్షలు

మొదటి పేజీ తరువాయి...

శివ నరసింహారావు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గోపాల్ పెట్ లో చీఫ్ సూపరిడెంట్ గా రమేష్,డిపార్ట్మెంటల్ ఆఫీసర్ మహేందర్ రెడ్డి ని ఉన్నతాధికారులు నియమించినట్లు మండల విద్యాధికారి భాస్కర్ రెడ్డి తెలిపారు .దింతో గురువారం పరీక్ష కేంద్రాలలో అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు .ఈ సందర్భంగా విద్యాధికారి మాట్లాడుతూ పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందని ,విద్యార్థిని విద్యార్థులు పరీక్ష సమయానికి ముందుగానే సెంటర్ కు చేరుకోవాలని పరీక్షా కేంద్రంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని, సీసీ కెమెరాల పర్యవేక్షణలోనే పకడ్బందీగా పరీక్షలు నిర్వహిస్తామని అయన పేర్కొన్నారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు వాచీలు,ఎలక్ట్రానిక్ వస్తువులు,సెల్ ఫోన్లు,వెంట తీసుకుని రావద్దు సూచించారు.

# ప్రశాంతంగా ముగిసిన ఇంటర్ పరీక్షలు





ఎల్లారెడ్డి మార్చి 20 (ప్రజా జ్యోతి) ఇంటర్మీడియట్ పరీక్షలు గురువారం ప్రశాంతంగా ముగిశాయి. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఆదర్శ పాఠశాలలో జరిగిన ద్వితీయ సంవత్సర పరీక్షల్లో చివరి రోజు పరీక్ష రాసిన విద్యార్థులు పరీక్షా కేంద్రం నుంచి బయటకు వస్తూనే కేరింతలు కొట్టారు.పరీక్షలు పూర్తికావడంతో విద్యార్థులు కేంద్రాల నుంచి ఉత్సాహంతో బయటకు వచ్చారు. తోటి స్నేహితులను కలుసుకున్నారు. రెండేళ్లు కలిసి చదువుకున్న స్నేహితులు దూరమవుతుండడంతో కొంతమంది నిట్టూర్పు చెందారు. సోషల్ వెల్ఫేర్ కళాశాలలో చదివే విద్యార్థులు ఇంటిబాట పట్టారు. పరీక్ష సెంటర్లలో పరిచయమైన విద్యార్థులు వారి చిరునామాలను తీసుకుని ఆనందంగా ఇళ్లకు వెళ్లి పోయారు.




## ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో
# ఉచిత వైద్య శిబిరం

నాగిరెడ్డిపేట్,మార్చి20(ప్రజాజ్యోతి): ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం రాజేంద్రనగర్ ఆధ్వర్యంలో జాతీయ సేవా పథకంలో భాగంగా వారం రోజుల పాటు నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో భాగంగా మూడవ రోజు గురువారం వయ్యారి బామల నిర్మూలన పై అవగాహన కల్పించారు.గ్రామంలో వయ్యారి భామలవల్ల ప్రజలకు జరిగే నష్టాలను వివరించారు.అందులో భాగంగానే వయ్యారి భామలను తొలగించి పరిసరాలను శుభ్రపరిచారు.అనంతరం గ్రామంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు.ఈఉచిత వైద్యశిబిరంలో అవసరమైన రోగులకు ఉచితంగా మందులు అందజేశారు.అంతకు ముందు గ్రామంలో వయ్యారిబామల నిర్మూలించాలని అనే నినాదాలతో ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ ఎస్ (జాతీయ సేవా పథకం) ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ శ్రీలత,డాక్టర్ మీనా,డాక్టర్ చైతన్య,ఏరువాక కేంద్రం కో ఆర్డినేటర్ అనిల్ రెడ్డి,శాస్త్రవేత్త రేవంత్,మాజీ సర్పంచ్ విజితా శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# అడిగిన సమాచారం ఇవ్వడం లేదని భార్యభార్తలు పురుగుల మందు డబ్బాతో హల్చల్

కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 20. అడిగిన సమాచారం ఇవ్వడం లేదని భార్యభార్తలు పురుగుల మందు డబ్బాతో గురువారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని జి జి హెచ్ ఆస్పత్రిలో హల్చల్ చేశారు. కామారెడ్డి జి జి హెచ్ ఆస్పత్రిలో అడిగిన సమాచారం ఇవ్వడం లేదని తాడ్వాయి మండలం చిట్యాల గ్రామానికి చెందిన పులి స్వప్న దంపతులు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుంటామని భార్యాభర్తలు ఆవేదన వ్యక్తం చేశారు. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. తాడ్వాయి మండలం చిట్యాల గ్రామానికి చెందిన పులి స్వప్న 2022 సంవత్సరంలో ప్రభుత్వ ఆస్పత్రిలో డెలివరీ కోసం వచ్చనని డెలివరీ కోసం ఆపరేషన్ చేసిన వైద్యులు కుట్లు సరిగా వేయకపోవడంతో గత సంవత్సరం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నానని. గత సంవత్సరం నవంబర్ నెలలో సూరారం వద్ద ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో మళ్ళీ ఆపరేషన్ చేయించుకున్నానని, జిల్లా ఆస్పత్రిలో తనకు ఆపేరేషన్ చేసిన వైద్యులు ఎవరో తెలుసుకోవడం కోసం సమాచార హక్కు చట్టం ద్వారా గత 14 నెలల క్రితం దరఖాస్తు చేసుకున్నామని.14 నెలలుగా పత్రి చుట్టూ తిరుగుతున్నా ఫలితం లేకపోవడంతో సమాచారం ఇవ్వడం లేదని 20 రోజుల క్రితం ప్రజావాణిలో కలెక్టర్ కు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు కదా కలెక్టరే ఇస్తారు అని డాక్టర్ విజయలక్ష్మి దురుసుగా మాట్లాడారని భార్యభార్తలు తెలిపారు. గురువారం ఇద్దరు తమకు సమాచారం ఇవ్వకపోతే పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుంటామని డబ్బాతో జిజిహెచ్ హాస్పిటల్ కు రావడం జరిగిందని తెలిపారు. అక్కడే ఉన్న ఆసుపత్రి కానిస్టేబుల్ లక్ష్మణ్ రావు వాళ్ల దగ్గరకు వచ్చి వివరాలు కనుక్కోని పురుగుల మందు డబ్బాను లాక్కున్నారు. ఏదైనా ఉంటే మాట్లాడుకోవాలని, ఇలా చేయడం సరికాదని సర్దిచెప్పారు. దాంతో భార్యభార్తలు అక్కడినుంచి వెళ్లిపోవడంతో ఆస్పత్రి వైద్యులు ఊపిరి పీల్చుకున్నారు.

# గణిత శాస్త్రం, చరిత్ర పూర్తిగా గెస్ట్ పద్ధతిన బోధించుటకు దరఖాస్తుల ఆహ్వానం

### రీజినల్ కో ఆర్డినేటర్ ఎన్. గంగరాం నాయక్

కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 20. కామారెడ్డి నగర పరిధిలోని సరంపల్లి ఎక్స్ రోడ్డు దగ్గర గల తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల పురుషుల డిగ్రీ కళాశాలలో గెస్ట్ పద్ధతిన మ్యాథమెటిక్స్, హిస్టరీ (గణిత శాస్త్రం) మరియు చరిత్ర) అధ్యాపకులుగా పనిచేయుటకు ఎన్ ఏ టి, ఎస్ ఏ టి అర్హులైన వారి నుండి ఈ 24 వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఆ సంస్థ రీజినల్ కో ఆర్డినేటర్ ఎన్. గంగారాం నాయక్ రీజినల్ కోఆర్డినేటర్ ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తులు చేసే ఔత్సాహికులు సంబంధిత కళాశాలలో దరఖాస్తు సమర్పించాలని సూచించారు. పూర్తి మెరిట్ ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేస్తామన్నారు.సెలవు దినములలో దరఖాస్తులు స్వీకరించబడవు , పని వేళలో మాత్రమే కళాశాలలో దరఖాస్తులు సమర్పించాలన్నారు. గడువు తేదీ ముగిసిన తర్వాత వచ్చే దరఖాస్తులు స్వీకరించబడవని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అన్నపూర్ణ తెలిపారు.మరిన్ని వివరములకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు 9299457541



# ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి 20.** బాన్సువాడ నియోజకవర్గ పరిధిలోని వర్ని, చందూర్, రుద్రూర్, కోటగిరి, పోతంగల్ మండల కేంద్రలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ పోచారం శ్రీనివాసరెడ్డి గారు,ఆగ్రోస్ చైర్మన్ శ్రీ కాసుల బాలరాజు అనంతరం వర్ని మండల పరిధలోని పాత వర్ని గ్రామంలో రూ 12.50 లక్షల రూపాయలతో నిర్మించనున్న గోదాం నిర్మాణానికి భూమి పూజ చేసిన పోచారం ఈ సందర్బంగా పోచారం మాట్లాడుతూ... రాష్టంలోని మిగితా జిల్లాలతో పోలిస్తే మన నిజామాబాద్ జిల్లాలో యాసంగి వరి ధాన్యం కోతలు ప్రారంభమయ్యాయి,అందుకు అనుగుణంగా రైతులు ధాన్యాన్ని దళారులకు అమ్ముకొని మోసపోవద్దని రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో మొట్ట మొదటగా మన నియోజకవర్గ పరిధిలోని వర్ని, చందూర్, రుద్రూరు, కోటగిరి, పోతంగల్ మండల కేంద్రాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించుకున్నాము రైతులకు ఎటువంటి నష్టం జరగకూడదు అని రైతు పండించిన ప్రతీ గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తూ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వ నిబంధనలకు లోబడి ఉన్న సన్నం రకం దాన్యాన్నికి ప్రోత్సహకంగా క్వింటాలుకు 500/- బోనస్ ఇవ్వడం జరుగుతుంది కావున రైతులు సద్వినియోగ పరచుకోవాలని ప్రభుత్వం ఏ గ్రేడ్ ధాన్యానికి 2320/- రూపాయలకు,కామన్ గ్రేడ్ 2300/- రూపాయలకు కొనుగోలు చేస్తుందని, రైతులు శుభ్రం చేసి పొల్లు లేకుండా,తేమ 17% లోపు ఉండేల కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని తెలియజేసారు..ఈ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవాలలో బోధన్ సబ్ కలెక్టర్ శ్రీ వికాస్ మహాతో గారు, వర్ని మండల మార్కెట్ కమిటీ అధ్యక్షులు శ్రీ సురేష్ బాబా గారు, కోటగిరి మండల మార్కెట్ కమిటీ అధ్యక్షులు శ్రీ



గైక్వాడ్ హన్మంతు మరియు వర్ని, చందూర్, రుద్రూర్, కోటగిరి, పోతంగల్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# నేర-ధన రాజకీయాలను నిలువరించాలి

## జె.జె.సి.పి. బాబూరావు, రీసెర్చ్ స్కాలర్

**రామారెడ్డి మార్చ్ 20 (ప్రజా జ్యోతి)** అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా వర్ధిల్లుతున్న భారతదేశంలో నేడు ప్రజాస్వామ్యం నేర చరితుల మరియు ధన రాజకీయుల చేతుల్లో బంధీగా కునారిల్లుతూ 'ప్రమాద ప్రజాస్వామ్య సంకేతాల'తో కొట్టుమిట్టాడుతుంది. నేడు దేశంలో భూతద్దం పెట్టి వెతికినా స్వచ్ఛమైన రాజకీయాలు మచ్చుకైనా కనుచూపుమేరలో కూడా కనిపించని పరిస్థితులు చాలా స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఈ రకంగా నేడు దేశంలో నీతివంతమైన రాజకీయాలకు ఏమాత్రం చోటు లేకుండా పోవడం నిజంగా విచారకరం. ప్రజల చేత, ప్రజల కొరకు, ప్రజలే ఎన్నుకొనే ప్రభుత్వ విధానాన్ని ప్రజాస్వామ్యం అంటారు అని అమెరికా మాజీ అధ్యక్షుడు అబ్రహం లింకన్ చాలా స్పష్టంగా నిర్వచించారు. కాని నేటి ప్రజాస్వామ్య భారతం అంతా మాఫియా మరియు మనీ విషపు కోరల్లో బంధీగా మారి అప్రజాస్వామికంగా రూపుదాల్చుకోవడం విచారకరం. నేడు దేశంలో ప్రజాస్వామిక రాజకీయాలు కనుమరుగుతూ క్రమంగా నేర రాజకీయాలు మరియు ధన రాజకీయాలుగా చలామణి కావడం తద్వారా ప్రజాస్వామ్య మనుగడకు అంతులేని నష్టాన్ని కలిగిస్తూనే ఉన్నాయి. ఎన్నికలు - ప్రజాస్వామిక సంస్కరణలలో భాగంగా కృషిచేస్తున్న అసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్ రిఫార్మ్స్ (ఎ.డి.ఆర్) అనే సంస్థ ఇటీవల జరిపిన అధ్యయనం ప్రకారం 28 రాష్ట్రాలు మరియు మూడు కేంద్ర పాలిత అసెంబ్లీలలోని 4,123 మంది శాసన సభ్యులలో 4,092 మంది శాసన సభ్యుల అఫిడవిట్లను పరిశీలించి అనేక విషయాలను వెలుగులోకి తీసుకువచ్చింది. ఈ రిపోర్ట్ ప్రకారం మొత్తం శాసన సభ్యులలో 45 శాతం అంటే 1,861 మంది శాసన సభ్యులపై క్రిమినల్ కేసులు నమోదు అయినట్లుగా వెల్లడి కావడం నేర రాజకీయాల పరాకాష్టను చాలా స్పష్టంగా ఎత్తి చూపుతుంది. ఏకంగా 45 శాతం మంది నేర చరిత్రని కలిగి ఉండడం విస్మయానికి గురిచేయడమే కాకుండా ఆంతిమంగా 'ప్రజాస్వామ్య పరాభావాన్ని చాలా స్పష్టంగా ఎత్తి చూపింది' అని చెప్పడంలో ఏమాత్రం సందేహం లేదు. ఈ విధంగా 45 శాతం మంది సభ్యులపై క్రిమినల్ కేసులు నమోదు అయిననూ వారు నిస్సిగ్గుగా ప్రజాప్రతినిధులుగా కొనసాగడం 'ప్రజాస్వామ్యానికి మాయని మచ్చ'గా మిగిలిపోతుంది అని ఖచ్చితంగా చెప్పవచ్చు. అసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్ రిఫార్మ్స్ (ఎ.డి.ఆర్) తన నివేదికని రాష్ట్రాల పరిశీలిస్తే సాధారణ కేసుల్లోనూ ఆంధ్రప్రదేశ్ శాసన సభ్యులు 70 శాతం నేరారోపణలు ఎదుర్కొంటున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని 174 మంది శాసన సభ్యులలో మొత్తం 138 మంది క్రిమినల్ కేసులను ఎదుర్కొంటున్నారు అని చాలా స్పష్టంగా అవగతమవుతుంది. కేరళలో 69 శాతం, తెలంగాణలో 69 శాతం, బీహార్ లో 66 శాతం, మహారాష్ట్రలో 65 శాతం, తమిళనాడులో 59 శాతంతో తర్వాతి స్థానాల్లో ఉండడాన్ని చాలా స్పష్టంగా గమనించవచ్చు. తీవ్రమైన క్రిమినల్ కేసులు ఎదుర్కొంటున్న శాసన సభ్యుల జాబితాలో ఆంధ్రప్రదేశ్ ( 56 శాతం ) అగ్రస్థానంలో ఉండగా ఆ తర్వాతి స్థానాల్లో తెలంగాణ (50 శాతం), బీహార్ (49 శాతం), ఒడిషా (45 శాతం), జార□ండ్ (45 శాతం) మరియు మహారాష్ట్ర (41 శాతం) తదితర రాష్ట్రాలు ఉండడాన్ని గమనించవచ్చు.ఆయా రాజకీయ పార్టీల వారీగా పరిశీలిస్తే క్రిమినల్ కేసులు ఎదుర్కొంటున్న శాసన సభ్యులు తెలుగుదేశం పార్టీలో అత్యధికంగా ఉండడాన్ని గమనించవచ్చు. ఆ పార్టీకి చెందిన 134 మంది శాసన సభ్యులలో 115 మంది శాసన సభ్యులపై క్రిమినల్ కేసులు నమోదు కావడం తద్వారా క్రిమినల్ కేసులలో దేశంలోనే తెలుగుదేశం పార్టీ 86 శాతంతో టాప్‌లో ఉండడమే కాకుండా 61 శాతం (82 మంది) శాసన సభ్యులు తీవ్రమైన ఆరోపణలు ఎదుర్కొంటుందడాన్ని చాలా స్పష్టంగా గమనించవచ్చు. ఇక మిగతా ఆయా రాజకీయ పార్టీల వారీగా పరిశీలిస్తే ద్రవిడ మున్నేట్ర కజగం శాసన సభ్యులలో 74 శాతం మంది శాసన సభ్యులు, సమాజ్ వాదీ పార్టీ శాసన సభ్యులలో 62 శాతం మంది శాసన సభ్యులు, ఆప్ శాసన సభ్యులలో 56 శాతం మంది శాసన సభ్యులు, కాంగ్రెస్ శాసన సభ్యులలో 52 శాతం మంది శాసన సభ్యులు, తృణమూల్ కాంగ్రెస్ శాసన సభ్యులలో 41 శాతం మంది శాసన సభ్యులు మరియు బి.జె.పి.కి చెందిన శాసన సభ్యులలో 39 శాతం మంది శాసన సభ్యులు ఆయా క్రిమినల్ కేసులు ఎదుర్కొంటున్నారు.అలాగే ద్రవిడ మున్నేట్ర కజగం పార్టీకి చెందిన శాసన సభ్యులలో 31 శాతం మంది శాసన సభ్యులు, సమాజ్ వాదీ పార్టీకి చెందిన 44 శాతం మంది శాసన సభ్యులు, ఆప్‌కి చెందిన శాసన సభ్యులలో 28 శాతం మంది శాసన సభ్యులు, కాంగ్రెస్‌కు చెందిన 30 శాతం శాసన సభ్యులు, పశ్చిమ బెంగాల్‌ను పాలిస్తున్న తృణమూల్ కాంగ్రెస్ శాసన సభ్యులలో 34 శాతం మంది శాసన సభ్యులు మరియు బి.జె.పి.కి చెందిన శాసన సభ్యులలో 26 శాతం మంది శాసన సభ్యులు తీవ్రమైన నేరారోపణలు ఎదుర్కొంటున్నారు. ఈ రకంగా ఆయా జాతీయ మరియు ప్రాంతీయ పార్టీలకు చెందిన శాసన సభ్యులు క్రిమినల్ కేసులు మరియు తీవ్రమైన నేరారోపణలు ఎదుర్కొంటున్నారు. అదేవిధంగా దేశవ్యాప్తంగా 54 మంది శాసన సభ్యులు హత్యానేరాలను ఎదుర్కొంటుండగా 226 మంది శాసన సభ్యులు హత్యాయత్నానికి పాల్పడ్డ నేరాలను ఎదుర్కొంటున్నారు. అలాగే 127 మంది శాసన సభ్యులపై మహిళలపై నేరాలకు సంబంధించిన కేసులు ఉండగా వారిలో 13 మంది శాసన సభ్యులపై అత్యాచారం అభియోగాలు మోపబడి ఉండడం గమనార్హం. మహిళలపై నేరాలకు పాల్పడిన అత్యాచార నిందితులు శాసనసభ సభ్యులుగా కొనసాగుతూ ఉండడం ప్రజాస్వామ్యానికి మాయనిమచ్చయగా నిలుస్తుంది. ఈ రకంగా ప్రజాప్రతినిధులు ఆయా క్రిమినల్ కేసులు మరియు తీవ్రమైన నేరారోపణలతో పాటు హత్యా నేరాలలోనూ ఆరితేరడం సిగ్గుచేటు.అన్ని రాష్ట్రాల అసెంబ్లీల్లో సగటున శాసన సభ్యుల ఆస్తుల విలువ రూ.17.92 కోట్లు కాగా కేవలం నేరారోపణలు ఎదుర్కొంటున్న శాసన సభ్యుల సగటు ఆస్తులు రూ.20.97 కోట్లుగా ఉండడాన్ని కూడా ఈ ఎ.డి.ఆర్ నివేదిక చాలా స్పష్టంగా వెలుగులోకి తీసుకురావడాన్ని సైతం గమనించవచ్చు. మొత్తంగా ఈ అసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్ రిఫార్మ్స్ (ఎ.డి.ఆర్) నివేదిక అనేక నేరమయ నీచ రాజకీయాలను బహిర్గతపరిచింది. నేడు దేశ రాజకీయాలలో ప్రజాప్రతినిధుల నేరాలు రోజురోజుకు పెరుగుతుండడం కడు విచారకరం. అందువల్ల ప్రజాస్వామ్యంలో నేరమయ రాజకీయాలకు ఏమాత్రం స్థానం కల్పించరాదు. నేరాలను నిలువరించే దిశలో ప్రభుత్వాలు తగిన విధంగా వ్యవహరించడం లేదు విమర్శలు తరచుగా వినిపిస్తూనే ఉన్నాయి. నేడు భారతదేశ రాజకీయాలు ఓట్లు, నోట్లు, సీట్లు అనే విధంగా మారడం అసలు సిసలైన ప్రజాస్వామ్యాన్ని పాతాళంలోకి తొక్కి వేశాయి. చెమట చుక్కలు చిందించకుండా ప్రజల సొమ్మును దోచుకుని రాత్రికిరాత్రే కోటీశ్వరులుగా ఎదిగే అవకాశాలు భారతదేశ రాజకీయాలు కల్పించడం కడు విచారకరం. ఈ నివేదికను చాలా సునిశితంగా పరిశీలిస్తే ఆయా పార్టీలు అన్ని కూడా నేర మరియు ధన రాజకీయాలలో పాలుపంచుకుంటూ ప్రజాస్వామ్య పునాదులను సైతం పెకిలిస్తూ అప్రజాస్వామికంగా వ్యవహరిస్తున్నాయి అని ఘంటాపథంగా చెప్పవచ్చు. ఈరోజుల్లో కనీసం గ్రామ



పంచాయితీ సర్పంచ్ గాను గెలవడానికి కూడా కోటి రూపాయల దాకా కూడా ఖర్చు చేస్తున్న హెచ్చు ఘటనలు చాలా స్పష్టంగా కనిపిస్తున్నాయి. తీరా ఎన్నికల్లో గెలిచాకా 'దోచుకోవడం మరియు దాచుకోవడం' తప్పితే వారు ప్రజలకు ఒరగబెట్టేది ఏమి ఉండదు. డబ్బులు ఉన్నవారే నేడు రాజకీయాలలో రాణిస్తున్నారు తప్ప సామాన్యులకు రాజకీయాలలో రాణించే అవకాశాలు కనుచూపుమేరలో కూడా కనబడడం లేదు. ఎన్నికలను సజావుగా అవినీతి మరియు అన్యాయాలకు తావు ఎన్నికలను నిర్వహించడంలో ఎన్నికల కమీషన్లు సైతం విఫలం కావడం కూడా నేర మరియు ధన రాజకీయాలు మరింతగా పెట్రేగిపోవడానికి దోహదం చేస్తుంది అని నిస్సందేహంగా చెప్పవచ్చు. అందువల్ల ఎన్నికల కమీషన్ నిద్రావస్థ నుండి మేల్కొని నేర మరియు ధన రాజకీయాలను పూర్తిగా నిలువరించే దిశగా ప్రక్షాళన గావించే విధంగా తగిన చర్యలు తీసుకొని ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాల్సిన అవసరం నేడు ఎంతైనా ఉంది.



# అభివృద్ధిలో అధికారుల పాత్ర కీలకం

### జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతరావు

**ప్రజా జ్యోతి జుక్కల్ ఆర్సీ మార్చి 20** అభివృద్ధిలో అధికారుల పాత్ర కీలకం అని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతరావు అన్నారు.జుక్కల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలో పని చేసే అన్ని శాఖల అధికారులతో కలిసి ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు సమీక్షా సమావేశం నిర్వహించారు.అభివృద్ధికి సంబంధించి శంకుస్థాపనల పనులను త్వరితగతిన పూర్తి చేయాలని,ఈ విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యం చేయరాదన్నారు.నియోజకవర్గ అభివృద్ధికి అధికారులు సమన్వయంతో ముందుకు సాగాలని అందుకు క్షేత్రస్థాయిలో పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాల్సిందిగా తెలిపారు.ఈ విషయంలో ఎక్కడైనా ఏమైనా ఇబ్బందులు ఉన్నట్లయితే తన దృష్టికి తీసుకురావాలని సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తానని ఆయన తెలిపారు.



# మండలంలో ప్రశాంతంగా ముగిసిన ఇంటర్ పరీక్షలు

**నాగిరెడ్డిపేట్, మార్చి 20(ప్రజాజ్యోతి):** మండల కేంద్రంలోని మొదటిసారిగా ఏర్పాటు చేసిన ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగిన ఇంటర్మీడియట్ పరీక్షలు గురువారంతో ప్రశాంతంగా ముగిశాయి.ఈనెల 5 తేదీ నుంచి ప్రారంభమైన ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం ప్రధాన పరీక్షలు గురువారంతో ప్రశాంతంగా ముగిసాయి .చివరి రోజు ఎగ్జామ్స్ సెంటర్ ద్వితీయ సంవత్సర విద్యార్థులకు కామర్స్/ఎకనామిక్స్ పరీక్షలో 177 విద్యార్థులకు గాను 170 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారని. ఏడుగురు విద్యార్థులు గైరాజరయ్యారని,ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసు బందోబస్తు మధ్య పరీక్షలు పకడ్బందీగా నిర్వహించినట్లు సీఎస్ విష్ణు తెలిపారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం చివరి రోజు పరీక్ష రాసిన విద్యార్థులు పరీక్షా కేంద్రం నుంచి బయటకు వస్తూనే కేరింతలు కొట్టారు.స్నేహితుల నుంచి వీడ్కోలు తీసుకుంటూ త్వరలోనే మళ్ళీ కలుద్దామని ఇంటిబాట పట్టారు.

## అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలోకి తీసుకెళ్లవలసిన

# బాధ్యత ప్రతి నాయకుడు తీసుకోవాలి

### ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు

**ప్రజా జ్యోతి జుక్కల్ ఆర్సీ మార్చి 20** జుక్కల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతరావు మాట్లాడుతూ..ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పెద్ద ఎత్తున ప్రజల్లోకి తీసుకెళ్లాలని నాయకులను ఆదేశించారు.పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతికి ప్రజా ప్రభుత్వం కృషి చేస్తున్నదని 2025-2026 రాష్ట్ర వార్షిక బడ్జెట్ లో ఎస్సీ, ఎస్టీ, మైనారిటీల సంక్షేమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం భారీగా నిధులు కేటాయించిందని హర్షం వ్యక్తం చేశారు.జుక్కల్ నియోజకవర్గ అభివృద్ధికి కూడా గతంలో ఎన్నడూ లేని విధంగా నిధులు మంజూరు చేయిస్తున్నానని తెలిపారు.మౌలిక సదుపాయాలతో పాటు, దశాబ్దాలుగా పెండింగ్ లో ఉన్న సమస్యలను కూడా పరిష్కరించుకుంటున్నామని అన్నారు.రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతానని భరోసా ఇచ్చారు.బీఆర్ఎస్ పార్టీ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి దివాళా తీయించినా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆర్థిక క్రమశిక్షణతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని అన్నారు.కాబట్టి మనమందరం ఐక్యమత్యంగా పని చేస్తూ, ప్రభుత్వ



కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ బీఆర్ఎస్ పార్టీ నాయకుల దుష్ప్రచారాన్ని తిప్పి కొట్టాలని సూచించారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేసి సత్తా చాటాలని,ఆ దిశగా కార్యాచరణ సిద్ధం చేసుకొని పని చేయాలని పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని వివిధ మండలాల నాయకుడు పాల్గొన్నారు.

# రేషన్ షాపులో అవినీతి జరిగిందా? లేదా?

### తనిఖీ చేసి 24గంటలు గడిచిన..!
### పై అధికారులకు నివేదిక ఇవ్వని వైనం..?
### ఫిర్యాదు అందిన ఐదు ఐదు రోజుల తరువాత అధికారి పరిశీలన
### స్టాక్ తక్కువ ఉన్నా చర్యలు తీసుకోని అధికారి..?
### వార్త రాస్తే ఆకతాయిలు ఫోన్ చేసి బెదిరింపులు

**కామారెడ్డి ప్రజా జ్యోతి ప్రతినిధి (బీర్కూర్) మార్చి 20.** కామారెడ్డి జిల్లా బీర్కూర్ మండలం కిష్టాపూర్ గ్రామంలో ఓ రేషన్ షాపు లో ఈ పాస్ మిషన్లో 14క్వింటాళ్ల 28 కిలోల బియ్యం ఆన్లైన్ లో నిల్వ ఉన్నట్లు చూపుతుంది. కానీ ఆ షాప్లో ఫిజికల్ గా బియ్యం బస్తాలు లేవు..? ఇదే విషయం ఎన్ఫోర్స్మెంట్ డీటీ ఖాజ కు ఫిర్యాదులు అందిన ఆయన 5 రోజుల తరువాత స్పందించడం విశేషం,ఆ లోపు ఆ షాపు డీలర్ వేరే మండలం నుంచి పది క్వింటాళ్ల వరకు బియ్యాన్ని తీసుకవచ్చి నిల్వ చేశారని స్థానికుల సమాచారం? ఈ విషయం నిల్వ ఉంచిన మరునాడు ఎన్ఫోర్స్మెంట్ డీటీ ఖాజా తనిఖీ చేశారు. ఫిజికల్ గా బియ్యం దుకాణంలో లేవనే ఫిర్యాదులు అందిన ఆ సమయంలో ఆ అధికారి రాలేదు. ఆ అధికారి తీరుపై పలు అనుమానాలు రేకెత్తిస్తుంది. బుధవారం ఉదయం 11గంటల సమయంలో షాపును తనిఖీ చేసిన ఎన్ఫోర్స్మెంట్ అధికారి రిజిష్టర్ తో పాటు, ఈ పాస్ మిషన్ ను తీసుకొని సరిచూడగా వీటి మధ్య బియ్యం నిల్వలో తేడా కన్పించినట్లు తెలిసింది.ఈ లెక్క సక్రమంగా లేకపోవడంతో ఆ అధికారి ఆ షాప్ నుంచి వెళ్లిపోయి తహసీల్దార్ ఆఫీస్ లో దీనిపై మాట్లాడినట్లు సమాచారం.? అనంతరం మళ్లీ ఆ అధికారి అదే షాపుకు వచ్చి ఇందులో ఏ లాంటి పొరపాట్లు లేవని కొందరి వినియోగదారుల వద్ద సంతకాలు తీసుకోవడం గమనార్హం. ఎన్ఫోర్స్మెంట్ అధికారి రేషన్ దుకాణాన్ని తనిఖీ చేసి 24 గంటలు గడిచిన ఇప్పటి వరకు ఆ రిపోర్టును సంబంధిత ఉన్నత



అధికారులకు సమర్పించాల్సి ఉండగా, సమయం గడిచిన నివేదిక సమర్పించలేదని ఆ అధికారులు పేర్కొనడం గమనార్హం. రేషన్ షాపు పరిశీలనలో ఎన్ఫోర్స్మెంట్ అధికారి తనిఖీలో నిర్లక్ష్యం వ్యవహరించినట్లు ఆరోపణలు వెల్లువెతుతున్నాయి. అయితే ఈ రేషన్ దుకాణ డీలర్ పై గతంలో సైతం కేసు నమోదు కావడం విశేషం. అధికారులు ఆరోపణలు వచ్చిన రేషన్ దుకాణాలపై మరోసారి పరిశీనలు చేస్తే పలు విషయాలు వెలుగులోకి రానున్నాయి అని స్థానికుల సమాచారం. ఈ విషయం పై సమాచారం కొరకు సంబంధిత అధికారులను తెలుసుకోగా ఇంకా పూర్తి సమాచారం నివేదిక ఇన్ఫోసిమెంట్ డిటి సమర్పించలేదని మాట దాటవేశారు. అంతేగాక సంబంధిత డీలర్ స్థానిక లోకల్ లీడర్ లతో బెదిరింపులకు పాల్పడే ప్రయత్నం చేయడం , స్థానికులతో ఫోన్ చేయించడం , సంబంధిత డీలర్ కూడా ఫోన్ చేసి మాట్లాడడం పై అనుమానాలు రేకెత్తిస్తున్నాయి. ఈ విషయంపై ఉన్నత అధికారులు పూర్తిస్థాయిలో విచారణ చేపట్టాల్సిందిగా కోరుతున్నారు.

# మహిళలకు కుట్టుమిషన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతరావు

**ప్రజా జ్యోతి జుక్కల్ ఆర్సీ మార్చి 20** పిట్లం మండల కేంద్రంలో ఎస్సీ కార్పొరేషన్ వారి సౌజన్యంతో ఎస్సీ నిరుద్యోగ మహిళలకు కుట్టు మిషన్లు జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతరావు పంపిణీ చేశారు.గతంలో వీరికి ప్రభుత్వం తరపున ఉచిత శిక్షణ ఇచ్చిన నేపథ్యంలో ఉచితంగా కుట్టు మిషన్లు పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతరావు మాట్లాడుతూ...మహిళా సాధికారత లక్ష్యంగా,అన్ని రంగాల్లో మహిళలు రాణించాలని ప్రజా ప్రభుత్వం ఆడబిడ్డలకు అండగా ఉంటూ ప్రోత్సహిస్తుందని అన్నారు.మహిళలు వంటింటికి పరిమితం కాకుండా, వారి కాళ్ల మీద వారు నిలబడేలా, ఆర్థికంగా నిలబెడుతూ,వ్యాపార రంగంలో నిలదొక్కుకునేలా,స్వయం సహాయక మహిళా సంఘాలను బలోపేతం చేస్తూ,రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు.ఆడబిడ్డలు చదువు మధ్యలో ఆపేయకూడదని,ఉన్నత విద్యలు అభ్యసించాలని సూచించారు. మహిళల చదువుతోనే కుటుంబాలు బాగుపడుతాయని చెప్పారు. అదేవిధంగా ప్రజా ప్రభుత్వం పేద బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేస్తుందని అన్నారు.అన్ని వర్గాల ప్రజలకు సామాజిక న్యాయం అందించడమే ప్రజా ప్రభుత్వ ధ్యేయమని అన్నారు.ఎస్సీ వర్గీకరణ, బీసీ కులగణన వంటి చారిత్రాత్మక బిల్లులకు అసెంబ్లీ ఆమోదం లభించిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి, పట్టుదల వల్లే ఇది సాధ్యమైందన్నారు.ఇటువంటి చారిత్రాత్మక బిల్లులు అసెంబ్లీలో ఆమోదం పొందిన సమయంలో తాను శాసన సభ్యుడిగా శాసన సభలో ఉండడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నానని,తనను ఎమ్మెల్యేగా గెలిపించిన జుక్కల్ నియోజకవర్గ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు హన్మండ్లు, సీనియర్ నాయకులు రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఎల్లారెడ్డి పట్టణాన్ని మరింత అభివృద్ధి చేస్తాం





## ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు

**ఎల్లారెడ్డి మార్చి 20 (ప్రజా జ్యోతి)** ఎల్లారెడ్డి పట్టణ అభివృద్ధికి నిత్యం కృషి చేస్తామని ఎమ్మెల్యే మదన్ మోహన్ అన్నారు. గురువారం పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎల్ఈడీ వీధి లైట్లను పరిశీలిస్తూ, వాటి పనితీరును స్వయంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, “ఎల్లారెడ్డి పట్టణ ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించడమే నా లక్ష్యం. శుభ్రత, ప్రకాశవంతమైన వీధులు, ఆధునిక సౌకర్యాలు అందించేందుకు కృషి జరుగుతుంది అని తెలిపారు. నగర సుందరీకరణలో మరో కీలక ముందడుగు వేశామన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల సౌకర్యాన్ని నిర్వీర్యం చేసి రాష్ట్రాన్ని అధోగతి అప్పుల పాలు చేసి రాష్ట్రాన్ని నిట్టన ముంచారన్నారు. అదేవిధంగా త్వరలోనే ఆర్టీసీ బస్టాండ్ ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీస్తామని చెప్పారు. ఎమ్మెల్యే మదన్ మోహన్ నాయకత్వంలో ఎల్లారెడ్డి మరింత అభివృద్ధి చెందుతుందని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మహేష్, పట్టణ అధ్యక్షులు వినోద్ గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్లు సత్యం, పద్మ శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కురుమ సాయిబాబా, సొసైటీ వైస్ చైర్మన్ ప్రశాంత్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, పట్టణ వాసులు పాల్గొన్నారు.



## భవన నిర్మాణ కార్మిక సంఘ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

**ఎల్లారెడ్డి మార్చి 20 (ప్రజా జ్యోతి)** ఎల్లారెడ్డి పట్టణంలో నూతనంగా నిర్మించిన భవన నిర్మాణ కార్మిక సంఘ నూతన భవనంను గురువారం ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్మోహన్ భవన నిర్మాణ కార్మికులతో మాట్లాడుతూ మీకు ఏ సమస్య వచ్చినా నేను అండగా ఉంటానని భరోసా కల్పించడం జరుగుతుందని అన్నారు. త్వరలో ఇందిరమ్మ ఇల్లు నిర్మించబోతున్నాం అందుకు మీ సహకారం అవసరమన్నారు. గరీబి, పేద ప్రజలకు సహకరిస్తూ వారిని సంతృప్తిపరిచే విధంగా తక్కువ వ్యయాలతో ఇల్లు నిర్మించాలని ఈ సందర్భంగా తెలియజేశారు. అనంతరం భవన నిర్మాణ సంఘ సభ్యులు ఎమ్మెల్యే మదన్ మోహన్ కు శాలువాతో సన్మానించి, పూలగుచ్చం అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# బాన్సువాడ బిఆర్ఎస్ పార్టీ ఆఫీస్‌లో పత్రిక సమావేశం




## మున్సిపల్ వైస్ చైర్మన్ జుబేర్

**బాన్సువాడ టౌన్ రాజా జ్యోతి 20.** బాన్సువాడ మండల్ టిఆర్ఎస్ పార్టీ మున్సిపల్ వైస్ చైర్మన్ జుబేర్ పత్రిక సమావేశం లో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో విఫలమైంది 420 హామీలు గాలికి వదిలేసారు బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి బాన్సువాడ నియోజకవర్గానికి ఎన్ని నిధులు తెచ్చారో ప్రజలకు చెప్పాలని ఆయన అన్నారు ప్రజలను మోసం చేస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ప్రజలు అతి త్వరలో బుద్ధి చెప్తారని మున్సిపల్ వైస్ చైర్మన్ జుబేర్ అన్నారు.

# ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే వ్యవసాయ సలహాదారు ఆగ్రో చైర్మన్





బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి 20. బాన్సువాడ నియోజకవర్గం పోతంగల్ మండల కేంద్రంలోని షాధిఖానలో ముస్లిం సోదారులకోసం పోతంగల్ మండల నాయకులు మాజీ ఎంపీపీ మాజీ జడ్పీటీసీ శ్రీ శంకర్ గారు ఏర్పాటు చేసినటువంటి ఇఫ్తార్ విందులో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీ పోచారం శ్రీనివాస రెడ్డి రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ శ్రీ కాసుల బాలరాజు స్థానిక ప్రజాప్రతినిధులు నాయకులు ముస్లిం సోదరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రతి గర్భిణీకి అందేలా వైద్య సిబ్బంది కృషి చేయాలి





## జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 20.** గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వైద్యులు, ఇతర సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఆసుపత్రుల్లో కాన్పులు పెరగాలని, అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రసవాలు నిర్వహించాలని, తద్వారా జిల్లా ఆసుపత్రి ఏరియా ఆసుపత్రి, జనరల్ ఆసుపత్రి లో రద్దీ తగ్గించేలా చూడాలి అని తెలిపారు.అన్ని ఆసుపత్రు లలో సిజేరియన్ కాన్పులు తగ్గించి సాధారణ ప్రసవాలు పెంచాలని సూచించారు. ప్రస్తుత వేసవి కాలం వేడిమి వల్ల సంభవించే వడ దెబ్బ వంటి ఆరోగ్య సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించడానికి తగిన చర్యలు చేపట్టి రాపిడ్ రెస్పాన్స్ బృందాలను మండలాల వారిగా ఏర్పాటు చేసి అవసరమైన మందులు అందు బాటులో ఉంచాలి అని వైద్యాధికారులను ఆదేశించారు.. ఆర్.బి.ఎస్.కే రాష్ట్రీయ బాల ఆరోగ్య స్వాస్త్ కార్యక్రమం లో అందరూ విద్యార్థుల కు స్క్రీనింగ్ ,ఆరోగ్య పరీక్షలు పెంచాలని , ఆరోగ్య కేంద్రాల్లో వైద్యులు , సిబ్బంది సమయ పాలన తప్పకుండా పాటించాలని అన్నారు. విధులకు గైర్హాజరు కాకూడదు అని హెచ్చరించారు...ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి.. డా.చంద్రశేఖర్, ప్రోగ్రాం అధికారులు డా.శిరీష, డా.రాధిక, డా.విద్య, డా.ప్రభు కిరణ్, డా.అనురాధ జిల్లా లోని ప్రభుత్వ వైద్యులు, ఆర్.బి.ఎస్.కే.వైద్యులు ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేసిన బిజెపి నాయకులు





**బీర్కూర్ (ప్రజా జ్యోతి) మార్చ్ 20** కామారెడ్డి జిల్లా బీర్కూర్ మండల కేంద్రంలోని ఈరోజు బిజెపి అధ్యక్షుడు నాగేళ్ల సాయి కిరణ్ మాట్లాడుతూ అందరికీ నమస్కారం ఏప్రిల్ 2020 సమయంలో దేశం ప్రజలు కరోనా తో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నా తినడానికి తిండి లేక ఆకలితో అల్లాడుతున్న సమయంలో ప్రజల కు దేశ ప్రధాని నరేంద్ర మోడీ ప్రధాన మంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన పథకం కింద పేద ప్రజల కు 5 ఏళ్ల నుంచి ఉచిత రేషన్ బియ్యం ఇచ్చి వారి ఆకలి తీర్చిరు దేశం లో 80 కోట్ల మంది కి ఈ పథకం కింద లబ్ధి పొందుతున్నారు అలాంటిది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫోటో ఉంచి ప్రధాని నరేంద్ర మోడీ ఫోటో రేషన్ షాపుల్లో పెట్టక పోవడం దూరదృష్ట కారణమ్కెన చర్య బీర్కూర్ మండల%శీ% లో ఉన్న ప్రతి ఒక్క రేషన్ షాపుల్లో ప్రధాని నరేంద్ర మోడీ ఫోటో ఉంచాలి అని స్థానిక తహసీల్దార్ లత కుమారి కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు నాగేళ్ల సాయి కిరణ్ మండల ప్రధాన కార్యదర్శి లు మల్లె యోగేష్, బొంత లా శ్రీనివాస్ బీజేవైమ్ మండల ప్రెసిడెంట్ కొట్టే వినేష్, స్సీ మోర్చా మండల ప్రెసిడెంట్ మేత్రీ సాయిలు బిజెపి సీనియర్ నాయకులు హన్మాన్లు, సాయి బాబా, కార్యకర్తలు వడ్ల బస్వరాజు, పండారి, ఆవారి శంకర్ పాల్గొన్నారు



# అక్రమంగా ఇసుకను తరలిస్తున్న వాహనాలను పట్టుకున్న పోలీసులు

**మాచారెడ్డి ప్రజాజ్యోతి మార్చి 20.** మాచారెడ్డి మండలంలో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న వాహనాలను పట్టుకున్నట్లు మాచారెడ్డి ఎస్సై అనిల్ కుమార్ తెలిపారు. గురువారం ఉదయం ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న పాల్వంచ వద్ద ఒక లారీని, ఒక ట్రాక్టర్ ను వాడి గ్రామం వద్ద, ఇంకొక ట్రాక్టర్ ను, బండరామేశ్వర్ పల్లి వాగు వద్ద పట్టుకొని మాచారెడ్డి పోలీస్ స్టేషన్ కు తీసుకొచ్చి కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా మాచారెడ్డి ఎస్సై మాట్లాడుతూ ఎవరైనా అక్రమంగా ఇసుకను తరలిస్తే చట్టరీత్యా చర్యను తీసుకొన బడతాయని, ఎవరైనా అక్రమంగా ఇసుకను తరలిస్తే 100 కి కాల్ చేయాలని మాచారెడ్డి, పల్వాంచ మండల ప్రజలకు తెలియజేశారు.

# పదవ తరగతి విద్యార్థులకు పరీక్షా సామాగ్రి పంపిణీ

**మాచారెడ్డి, పాల్వంచ మార్చి20(ప్రజాజ్యోతి):** మాచారెడ్డి మరియు పాల్వంచ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మాచారెడ్డి మరియు పాల్వంచ లో పదవ తరగతి చదువుకుంటున్న విద్యార్థిని, విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని . ఈ సందర్భంగా ఎం ఈ ఓ గారు గురువారం పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారి తల్లితండ్రుల జ్ఞాపకార్థంగా విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పెన్నులు అందించడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు భయపడకుండా ధైర్యంగా పరీక్షలు రాయాలని, విద్యార్థులు కృషి చేసి మంచి ఫలితాలు సాధించి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు పదవ తరగతి విద్యార్థులకు పరీక్షా సామాగ్రి పంపిణీ చేసిన గడ్డం సుప్రియ గారు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు అభినందించారు.

